



మళ్లీ భూకంపం వచ్చే అవకాశం

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 307 గురువారం 5 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఎపి, తెలంగాణ లో భూ ప్రకంపనలు



### రిక్టర్ స్కేల్ పై 5.3 గా తీవ్రత నమోదు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలను భూ ప్రకంపనలు వణికించాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి 7.28వరకు పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లోని ములుగు కేంద్రంగా రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్ల గూడెం మధ్య ఉన్న ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమిలోపల 40 కి.మీ లోతున భూ కంపం వచ్చినట్లు గుర్తించారు.

మిగతా 2లో

## ఉద్యోగాల ఊసే లేకుండా

# గత పదేళ్ల పాలన...!

- ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



పెద్దపల్లి, 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

### సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం



2లో

## ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పడంలో రాటుదేలారు

- ప్రభుత్వం ప్రతి నెలా రూ.6500 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారన్నది పచ్చి అబద్ధం
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై త్వరలో రాహుల్ గాంధీకి లేఖ రాస్తా
- నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి సరైన స్థానంలో ఉంటుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్ 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 7లక్షల కోట్లు అప్పు అని దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పడంలో సీఎం రాటుదేలి పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆయన నోటివెంట ఎప్పుడూ అబద్ధాలే వస్తున్నాయని ఆరోపించారు. మిగతాది 2లో...

## వీడిన సస్పెన్స్

### మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్



ముంబై, 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త):: గత 11 రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర నూతన సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మహాయుతి కూటమి నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలవనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గవర్నర్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంపై గవర్నర్‌కు వివరించనున్నారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...

## పంజాగుట్టలో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్

**ఫోన్లు ట్యాప్ చేశారని హరీశ్ రావుపై కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు**

**ప్రణీత్ రావు సాయంతో కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేశారన్న కాంగ్రెస్ నేత**

**హరీశ్ రావుతో పాటు రాధాకిషన్ రావుపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు**



హైదరాబాద్ 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త):: హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిద్ధిపేట జిల్లా కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు.చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీశ్ రావుతో పాటు రిటైర్డ్ పోలీస్ అధికారి రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యులకు చెందిన ఇరవై ఫోన్లను ప్రణీత్ రావు సాయంతో ట్యాప్ చేశారని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. ఈ క్రమంలో పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది.



## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

- ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్
- తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం
- గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం
- సీఎం రేవంత్ నివాసంలో కంపెనీ ప్రతినిధి బృందం భేటీ
- ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి
- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



## గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 జర్నలిస్టు జర్నీ న్యూస్: గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. మిగతాది 2లో...

# ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన

**(మొదటి పేజి తరువాయి)**

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని?



అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆద్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

## సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం

శ్రీహరికోట,04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

# గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

**(మొదటి పేజి తరువాయి)**ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

**(మొదటి పేజి తరువాయి)**

సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశాయి. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# ఎపి, తెలంగాణ లో భూ ప్రకంపనలు

**(మొదటి పేజి తరువాయి)**

చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఇళ్లంతా కదిలిపోతున్నట్టు అనిపిండచంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు స్థానికులు తెలిపారు. కళ్లు తిరుగుతున్నట్లు అనిపించడం, ఇళ్లలో సామాన్లు పడిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కూడా భూ ప్రకంపనలు వచ్చిన వార్తలు వెలువడ్డాయి.

ఖమ్మం-ఏలూరు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో ఈ భూ ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఖమ్మం జిల్లా చర్ల, మణుగూరు ప్రాంతాల్లో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌లో కూడా పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కనిపించాయి. ఉదయం ఇళ్లలో ఉన్న ఉన్నవారు వీటిని గుర్తించగలిగినట్టు తెలుస్తోంది. బుధవారం ఉదయం వచ్చిన భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. తెలంగాణలో హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మలోని చర్ల, మణుగూరు సహా పలు ప్రాంతాల్లో పలు చోట్ల భూమి స్వల్పంగా కంపించింది. ఏపీలో జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది. తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు భూకంపాలు సంభవించే జోన్‌లో ఉన్నాయి. నదీ తీర ప్రాంతాలు, బొగ్గు గనులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తరచూ భూ ప్రకంపనలు నమోదవుతుంటాయి. భూమి పొరల్లో జరిగే సర్దుబాట్ల వల్ల కూడా అప్పుడప్పుడు ప్రకంపనలు నమోదవుతుంటాయి. బుధవారం సాధారణం కంటే ఎక్కువగా ఈ ప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఎన్టీఆర్ జిల్లాలో..తెలుగు రాష్ట్రాల్లో భూకంపం ప్రకంపనలు సృష్టించింది. విజయవాడలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. జగ్గయ్యపేట పరిసర గ్రామాల్లో సైతం భూమి కంపించింది. విజయవాడలో కూడా కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి ప్రజలు ప్రాణ భయంతో బయటకు పరుగులు పెట్టారు.

భద్రాద్రి కొత్తగూడెంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోనూ మూడు సెకన్లపాటు భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు ఒక్కసారిగా భూకంపం రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అలాగే మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ఐదు సెకన్లపాటు భూమి కంపించింది. ఉదయం 7:28 నిమిషాలకు భూ ప్రకంపనలు వచ్చాయి..మహబూబాబాద్ జిల్లా గంగారంలో భూమి తీవ్రంగా కంపించింది. భూకంపం దెబ్బకు కుర్చీలో కూర్చున ప్రజలు సైతం కిందపడిపోయారు. దీంతో అంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కరీంనగర్ విద్యానగర్‌లోనూ భూమి కంపించింది. నిలబడిన వారు సైతం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, సుల్తానాబాద్, కరీంనగర్, హుజురాబాద్‌లో సైతం స్వల్పంగా భూకంపం వచ్చింది. పెద్దపల్లి జిల్లాలో%ెా%పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. హనుమకొండ హంటర్ రోడ్ లోని దీన్ దయాల్ నగర్, విద్యుత్ నగర్ లోని స్థానిక ప్రజలు భయంతో ఇంటి నుంచి బయటకు పరుగులు తీసారు. వంట గదిలోని గిన్నెలు కింద పడ్డాయి

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

హైదరాబాద్ 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ . ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రతతో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

# ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పడంలో రాటుదేలారు

**(మొదటి పేజి తరువాయి)**

ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయినా ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. అబద్ధాలతో సీఎం తన మంత్రివర్గ సహచరులను, ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అప్పులకు తన ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్ల వడ్డీ చెల్లిస్తోందని సీఎం చెబుతున్నారని, అది కూడా పచ్చి అబద్ధమని అన్నారు.

తెలంగాణ అప్పులకు ప్రభుత్వం చెల్లిస్తోన్న వడ్డీ రూ.2900 కోట్లు మాత్రమేనని ఆర్బీఐ డాక్యుమెంట్‌లు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ నుంచి అక్టోబర్ చివరి వరకు ప్రభుత్వం వడ్డీల రూపంలో కేవలం రూ.2164 కోట్లు మాత్రమే చెల్లించినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేస్తోందని కేటీఆర్ అన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి ముందుగా తన ప్రవర్తనను మార్చుకుని, తెలంగాణ ప్రజలను అయోమయానికి గురిచేయడం మానుకోవాలని సూచించారు. హరీష్‌రావుపై తప్పుడు కేసు పెట్టారని, అలాంటి కేసులకు తాము భయపడబోమని అన్నారు.

రాహుల్ గాంధీకి లేఖ రాయబోతున్నా : తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అప్పుల గురించి కాదు..హామీల గురించి మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నిత్యం అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఏడాది పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై త్వరలో రాహుల్ గాంధీ కి లేఖ రాస్తానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి బండారం మొత్తం బయటపెడతానని కీలక వ్యాఖ్యలు చేశారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఇద్దరు తప్ప ఎవరూ బాగుపడలేదని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ కాదు..రేవంత్ బ్రదర్ రైజింగ్ అని అన్నారు.

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే చూపించాలని, నిరూపిస్తే అది రేవంత్ కే రాసిస్తానని కీలక ప్రకటన చేశారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి సరైన స్థానంలో ఉంటుంది : రేవంత్ రెడ్డీ..నువ్వెన్ని కథలు పడ్డా నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి సరైన స్థానంలో ఉంటుందని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎక్కడైతే పెట్టారో అక్కడ తెలంగాణ తల్లి కచ్చితంగా నిటారుగా నిలబడుతుందన్నారు. మూర్తీభవించిన స్త్రీగా తెలంగాణ తల్లిని కేసీఆర్ రూపొందించారన్నారు. కానీ కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భారతమాత రూపాన్ని వాజ్ పేయి అధికారంలోకి వచ్చాక మార్చలేదన్నారు. దేశంలో ఎన్నోచోట్ల అధికార మార్పిడి జరిపినప్పటికీ ఆయా రాష్ట్రాల విగ్రహాల రూపును మార్చలేదన్నారు. తెలంగాణ తల్లి రూపును మాపే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలన్నారు. అధికారం ఉందని పోలీసు బలగాల మధ్య మీ నాటకాలు కొంతకాలం మాత్రమే సాగుతాయని, కానీ ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అంబేద్కర్ సచివాలయం గురించి, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని 2007 ఉద్యమ కాలంలో రూపొందించినట్లు చెప్పారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం..

## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం...

### వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్. మాజీ ఎమ్మెల్యే ఆరూరీ రమేష్...








**వర్ధన్నపేట/డిసెంబర్ 04(జర్నలిస్ట్ వార్త):**

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం మైందని, స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమనిబి జె పి పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వర్ధన్నపేట
మాజీ ఎమ్మెల్యే ఆరూరీ రమేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపే మండలం లోని ఇల్లంద గ్రామంలో వన్నాల శ్రీరాములు ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలం పూర్తి చేసుకొని విజయోచవాలు చేసుకొంటున్న సందర్భంగా బి జె పి పార్టీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలను గుర్తు చేస్తూ ఛార్జ్ షిట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయంమన్నారు.
ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాని బుద్ది చెప్పడం కాయమన్నారు.
అధికారంలోకి వచ్చే ముందు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.ఆటో కార్మికులకు 12 వేలు, మహిళలకు 2500,ఆసరా పెన్షన్ 4000, వికలాంగులకు 6000 అని ఇలా ఎన్నో అలవికాని హామీలను ఇచ్చి నేడు విస్మరించారని చెప్పారు.ఏం చేశారని ఉత్సవాలు చేస్తున్నారో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజాప్రతినిధి అనేది మరిచి ఇంకా పోలీస్ అధికారిగానే వ్యవహారిస్తున్నారని అన్నారు.కార్యకర్తలను సైతం గుర్తు పట్టలేని ఎమ్మెల్యే,పోలీస్ అధికారిగానే పని చేస్తూ కార్యకర్తలతో బిజినెస్ చేస్తున్నాడని ఆరోపించారు.పాలనను సైతం అధికారులను అడ్డుపెట్టుకొనే సాగిస్తున్నాడని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి పనులకే కొబ్బరి కాయలు కొడుతు శంకస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ వ్యాపార సంస్థల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే నాగరాజు నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలి అనే ఆలోచన మరిచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శలు గుప్పించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరడుతూ ఎమ్మెల్యే ను గ్రామాల్లోకి రానీయకుండా తరిమికొడుతామని హెచ్చరించారు.బీజేపీ నాయకత్వంతోనే మామునూరు ఎయిర్ పోర్ట్ సాధ్యం అయిందని, కాంగ్రెస్ పార్టీ నేతలు తామే ఎయిర్ పోర్ట్ సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### తెలంగాణలో ప్రజా పాలన కాదు దౌర్భాగ్యపు పాలన సాగుతుంది...

#### మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని సంబరాలు చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.గడిచిన సంవత్సర కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాలను అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అబద్ధపు ప్రచారాలు చేసి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమం ఏదని ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి,రైతులకు రైతు బంధు, రెండు లక్షల రుణమాఫీ,వృద్దులకు,వికలాంగులకు ఆసరా పెన్షన్ వంటి ఏ హామీని అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని దౌర్జన్యపు పాలన అని అన్నారు.ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని బ్లాక్ మెయిల్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని,విద్యా వ్యవస్థ విచ్చిన్నం అయిందని,మార్పు పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.ప్రజా సంక్షేమం కోసం ఏ హామీలను అమలు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు ప్రజల పక్షాన నిబడుతామని ప్రజా పోరాటాలు చేస్తాంమని తెలిపారు.పదేళ్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని,ఎయిర్ పోర్ట్ కోసం కుడా గతంలోనే రైతులను తమ భూములు ఇచ్చేందుకు ఒప్పించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దమ్ముంటే ముప్పై రోజుల్లో రైతులను ఒప్పించి భూములను స్వాధీనం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తే మూడు నెలల్లోనే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో విమానాలు ఎగిరేలా మేము చేసి చూపిస్తామన్నారు.కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని పీవీ నరసింహ రావు ఓడిపోయిన తరుణంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయలేదని,కానీ నేడు ఇచ్చిన మాట ప్రకారం ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు,ఎన్నికల ముందే 200 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి శంకుస్థాపన చేశామని, వాటినే తిరిగి ప్రారంభించి మేము నిధులు తెచ్చామని జబ్బలు చరుచుకోవడం సిగ్గుచేటన్నారు.విలీన గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేపించడం జరిగిందని,ప్రణాళికతో డబుల్ లైన్ రోడ్డు పనులు చేపించామన్నారు.సంక్షేమ పరంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని,దౌర్భాగ్యమైన పాలనతో యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తామని తెలిపారు.గురువారం ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయం నుండి మడికొండ వరకు యాత్ర ముగింపు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపడుతున్నామని,2000 మందితో చేపడుతున్నామని,అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### వారెంటి లేని గ్యారెంటీ లు ఇచ్చి అధికారం లోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ...

#### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పేందుకు బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.వారంటీ లేని ఆరు గ్యారంటీలు ఇచ్చిందన్నారు.సంవత్సరం లోనే లక్ష కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో యాత్ర కో ప్రముఖ్ బన్న ప్రభాకర్,పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు తిరుపతి రెడ్డి,కుందూరు మహేందర్ రెడ్డి,జడ సతీష్,పట్టాపురం ఏకాంతం గౌడ్, రాయపురపు కుమారస్వామి,యాత్ర జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,కొండేటి సత్యం,మహేష్,నాంపల్లి యాకయ్య, ఐత రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతాం

## -మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు

వర్దన్నపేట/డిసెంబర్04(జర్నలిస్ట్ వార్త):
మాదిగల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అన్నారు.బుధవారం వర్దన్నపేట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జన్ను రాములును ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(మాస్) జన్ను రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేంత వరకు రాష్ట్ర



వ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని తెలిపారు.రాష్ట్రంలోని సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ప్రజాక్షేత్రం వైపు నిలబడతానని అన్నారు.తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య,జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,ఆటో యూనియన్ అధ్యక్షులు చీటూరి ఏలియా,బిసి నాయకులు భాస్కర్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బొక్కల ప్రభాకర్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ మండలం లో ప్రజా పాలనా విజయోత్సవాలు





బోథ్/ డిసెంబర్ 04 (జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలం లో ప్రజాపాలన దినోత్సవాన్ని, వన్యాప్రాని సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. ప్రణయ్ మాట్లాడుతూ రోజురోజుకి అంతరించి పోతున్న అటవీ సంపదను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వన్య ప్రాణుల ను కూడా సంరక్షించాలని కోరారు. వున్యప్రనులవల్ల ఏమైనా నష్టం జరిగితే దానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. వాణ్యప్రనులకు ఇలాంటి హనీతలపెట్టకుండ చూడవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఆడబిడ్డకు బాకీ పడ్డ రూ.30 వేలు చెల్లించాలి: ఎంఎల్సి కవిత

హైదరాబాద్, 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త):
అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు. బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎంఎల్సి కవిత ప్రసంగించారు. ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదని పేర్కొన్నారు.
నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సిఎం బాకీ ఉన్నారని చెప్పారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదని, ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారని, వీటన్నింటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు.తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి మళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదు కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సిఎం అంటున్నారు కదా..? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు



తీసుకురావాలని సవాలు చేస్తున్నానని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సిఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు.

# బోథ్ మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం





బోథ్/ డిసెంబర్ 04 (జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా అందుతున్న బెనిఫిట్స్ వివరించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగ పిల్లలకు చేపడుతున్న పథకాల, అభివృద్ధి పనుల గూర్చి వివరించారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలని వాళ్లు ఎందులోనూ తక్కువ కారని స్టీఫెన్ హాకింగ్ , లూయిస్ బ్రెయిలీ మరికొందరు గురించి ఉదాహరణలు చెప్పుతూ పిల్లలు, తల్లిదండ్రుల్లో ప్రోత్సాహాన్ని ఇచ్చే ప్రశాంగించారు. మండల విద్యాధికారి కుమ్మరి.పోశెట్టి చాలా వివరంగా చెప్పడం, ఆటల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం పట్ల పిల్లలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులందరూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంపీపీఎస్ బి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరసింహదాస్ , ఉర్దూ స్కూల్ ఉపాద్యురాలు వీణ, ఫిజితేరేపిస్ట్ సిఎచ్ మౌనిక సిఆర్పీ వెంకటరమణ, ఐఈఆర్పీ జె భూమన్న, ఎం భూమన్న తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## మర్ల పెల్లి పాఠశాలలో యోగ పై అవగాహన



బోథ్ /డిసెంబర్ 04 (జర్నలిస్ట్ వార్త): అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవతో అదిలాబాద్ జిల్లా ఆయుష్ విభాగం చొరవతో అదిలాబాద్ జిల్లాలో యోగ ద్వారా పాఠశాలల్లో యోగా పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. భాగంగా సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత విద్యార్థులకి యోగ పైన అవగాహన పిల్లలకి యోగ ఆసనాలు వేయించారు. విద్యార్థులకి యోగ ప్రాముఖ్యత యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు పిల్లలకి తెలియజేశారు.యోగ చేయడం నిత్య జీవితములో ఒక భాగం అని,విద్యార్థులకి పరీక్షల సమయములో మానసిక ఒత్తిడి తట్టుకోవడం లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తుంది అని విద్యార్థులు అను నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది తతరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో ముఖ్య కార్యకర్తలు,నాయకులు సమావేశం



తల్లాడ/డిసెంబర్ 04(జర్నలిస్ట్ వార్త): తల్లాడ పట్టణంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయిగారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం తల్లాడ రైతు వేదికలో ముఖ్య కార్యకర్తలు, నాయకులు సమావేశం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ,ఆధ్వర్యంలో నిర్వహించారు . గురువారం నాడు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో జరిగే మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి జన సమీకరణ గురించి చర్చించారు. తల్లాడ మండలం నుంచి 100 నుండి120 కార్లతో భారీ ర్యాలీ నీ వైరా రోడ్ లో గల G.N.R గార్డెన్ నుంచి 12 గంటలకు బయలుదేరడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, దుండేటి వీరారెడ్డి, రామ అప్పారావు, తూము వీరభద్రరావు, గణేశుల రవి, మారేళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ తదితరులు విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## చదువుతో పాటు ఆటలో ముందాలి

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ బ్యూరో /డిసెంబర్04(జర్నలిస్ట్ వార్త):** చదువుతో పాటు ఆటలో ముందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. జాతీయస్థాయి బాక్సింగ్ అండర్ 19 విభాగంలో విద్యార్థిని చందన ఎంపికయ్యారు.బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో 14వ డివిజన్ ఎనుమాముల సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన యాట చందన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అండర్ 19 బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థిని చందనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు క్రీడా సామాగ్రితోపాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాగే పట్టుదలతో పోటీ చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లి ఊరికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని చందన ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్,సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికొవెల శ్రీనివాస్,యాట వీరస్వామి,డివిజన్ యూత్ నాయకులు నీలం రాజేష్,దేశరాజు వెంకటేష్,సంగరబోయిన రాజేష్ ఖన్నా,మండల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## 5 కె రన్ ను విజయవంతం చేయాలి

### -టీపిసిసి,అధికార ప్రతినిధి, ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్



మహబూబాబాద్,04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కె రన్ ను విజయవంతం చేయాలని టీపిసిసి,అధికార ప్రతినిధి, మహబూబాబాద్ ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు సమావేశంలో బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా నేడు (గురువారం) ఉదయం మహబూబాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి క్రీడా కప్ 5 కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు,సామాజిక కార్యకర్తలు ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుండి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్,అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం,వాకింగ్, జాగింగ్,పరుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి,సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని,ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



రాయపర్తి/డిసెంబర్ 04 (జర్నలిస్ట్ వార్త): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని అన్నారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కానిస్టేబుల్ బాలాజీ ఇరుముడి కార్యక్రమానికి హాజరైన, జర్నలిస్ట్ నాయకులు



తల్లాడ/డిసెంబర్ 04(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని మంగాపురం గ్రామంలో బుధవారం తల్లాడ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ నాయక్ స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు పగడాల లచ్చిరెడ్డి, తాళ్ల జోసెఫ్, జర్నలిస్టులు ఎండి బహుదూర్, గొడ్ల బాబురావు హాజరై స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. 41 రోజుల పాటు కఠోర దీక్ష చేపట్టి శబరిమలైకి వెళుతున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మళ్లీ భూకంపం వచ్చే అవకాశం

### : నిపుణులు



హైదరాబాద్, 04డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్జీఆర్ఐ డైరెక్టర్ తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు. అందువల్లే హైదరాబాద్లో భూమి కంపించిందని వివరించారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదని సూచించారు

# భూకంపంతో ఇల్లు ధ్వంసం

### -తహశీల్దార్ వనజాకు వినతి నార పోగు అక్కమ్మ



తల్లాడ/డిసెంబర్04(జర్నలిస్ట్ వార్త): తల్లాడ,అల్లాడ మండల కేంద్రంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా భూకంపం వచ్చి తన ఇల్లు ధ్వంసం అయిందని తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడ తహశీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఉదయం 7 గంటల 27 నిమిషాలకు తాను ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా భూకంపం రావడంతో ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయని వినతిలో పేర్కొంది. అదేవిధంగా ఇంట్లో ఉన్న వంట సామాగ్రి కిందపడి పోయాయని, ఆందోళనతో బయటకు పరుగులు తీసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని తహ సిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రి భాను ప్రసాద్ విజయం

### -యువజన కాంగ్రెస్ బలోపితానికి కృషి చేస్తా



వర్దన్నపేట/డిసెంబర్04(జర్నలిస్ట్ వార్త): ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పత్రి భాను ప్రసాద్ ఘన విజయం సాధించారు.వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో వర్దన్నపేట మండల అధ్యక్షులుగా ఘన విజయం సాధించారు.ఈ సందర్బంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు.వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో వర్దన్నపేట మండలంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని అన్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను ప్రసాద్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్,మంచాల రామకృష్ణ, నాయకులు శ్రీపాద సతీష్,బండారి సతీష్,మహిళా నాయకురాలు తీగల సునీత, నాంపల్లి రవీందర్, సిలువేరు శ్రీధర్,విలాసారాపు వెంకట్,షబ్బీర్,తూల్ల రవి,అన్వర్,బెజ్జం పాపారావు, సూరారాపు నిరంజన్,కొండేటి సుధాకర్,కొండేటి మధుకర్, తుమ్మల యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పత్రి భాను ప్రసాద్

### - సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



వర్ధన్నపేట, డిసెంబర్ 4,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండల పరిధిలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. జరిగిన ఎన్నికల్లో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి, ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట మండలంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి, కాంగ్రెస్ పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను ప్రసాద్ ను శాలువా కప్పి, సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ, నాయకులు శ్రీపాద సతీష్, బండారి సతీష్, మహిళా నాయకురాలు తీగల సునీత, నాంపల్లి రవీందర్, సిలువేరు శ్రీధర్, విలాసారాపు వెంకట్, షబ్బీర్, తూల్ల రవి, అన్వర్, బెజ్జం పాపారావు, సూరారాపు నిరంజన్, కొండేటి సుధాకర్, కొండేటి మధుకర్, తుమ్మల యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాలను వైభవోపేతంగా తీర్చిదిద్దుతుంది

## - అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





వరంగల్ బ్యూరో, డిసెంబర్ 4,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాలను వైభవోపేతంగా తీర్చిదిద్దుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకుని దేవాలయాల్లో కనీస సౌకర్యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సాధించిన వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సురేఖ (డిసెంబర్ 4న) హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. బుధవారం ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సుదర్శన, గణపతి, నవగ్రహ చండీ హెూమాల అనంతరం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి సురేఖకి వేదపండితులు ఆలయలాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, రీజనల్ జాయింగ్ కమిషనర్ రామకృష్ణారావు, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్లు అంబుజ, లావణ్య, అంజానారెడ్డి, రామాంజనేయులు, సంధ్యారాణి, బాలాజి, రాష్ట్ర ఈవోల సంఘం అధక్షులు నరేందర్, ఆలయ ఈవో శ్రీనివాస శర్మ, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పనులను పూర్తి చేసేందుకుగాను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుదిట్టంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తుందన్నారు. దేవాలయాలను భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని తెలిపారు. సంవత్సర కాలంలో దేవాలయాల్లో పేరుకుపోయిన పెండిగింగ్ పనులను పూర్తి చేస్తూ, దేవాలయాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాలు, విశ్వాసాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ, రాష్ట్రంలో ప్రధాన పండుగలైన సమ్మక్క, సారాలమ్మ జాతర, బోనాల జాతరను ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని తెలిపారు. తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన సమ్మక్క సారాలమ్మ జాతర నిర్వహణకు గాను రూ.110.00 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 20 కోట్లు వెచ్చింగా గత ఏడాది ప్రభుత్వం రూ. 15 వేల కోట్లను మాత్రమే వెచ్చించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా దేవాదాయశాఖ కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా, సామూహిక కార్తీకమాస దీపోత్సవాలను 2 నవంబర్ 2024 నుండి 1 డిసెంబర్ 2024 వరకు ఈ వేడుకలను దేవాదాయ శాఖ చేపట్టిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా ఉత్సవ కమిటీల ఏర్పాటుకు జీవో తేవడం జరిగింది. పండుగలు, జాతరల సందర్భాల్లో దేవాలయాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పన నిమిత్తం దేవాలయాల్లో 126 ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 408 దేవాలయాలకు ట్రస్ట్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో వున్న 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు ప్రభుత్వం గ్రేడ్-%×××% ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించి, వారి కలను నిజం చేసిందని మంత్రి అన్నారు. ఈ సమయంలో వారు ఎంతో భావోద్వేగానికి గురైన తీరును తాను కళ్ళారా చూసానని తెలిపారు. 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత ఆలయ ఉద్యోగులందరికి బదిలీలు చేపట్టడంతో పాటు ప్రమోషన్లు కల్పించామని స్పష్టం చేశారు. భద్రాచలం, బాసర, అలంపూర్ జోగులాంబ దేవాలయాల్లో నదీ హారతి కార్యక్రమాన్ని దేదీప్యమానంగా చేపట్టామని మంత్రి తెలిపారు. దేవాదాయ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ఇందిరా మహిళా శక్తి గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకోవడం జరిగిందని తెలిపారు. పర్యాటక శాఖతో అనుసంధానమై 3 టెంపుల్ టూరిజం సర్క్యూట్‌లను తీర్చిదిద్దడం జరుగుతున్నదని స్పష్టం చేశారు. సిజిఎఫ్ నిధులతో రూ. 10.37 కోట్ల అంచనాలతో 25 పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం ఐటి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ, టి యాప్ ఫోలియో ద్వారా పలు సేవలను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సురేఖ అన్నారు. దాదాపు రూ. 400 కోట్ల రూపాయలతో తో రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో దేవాలయ అభివృద్ధి పనులతో పాటు భక్తుల సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వచ్చే బ్రహ్మోత్సవాల వరకు యాదాద్రి దేవాలయ, విమాన గోపురం పనులు పూర్తి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. దేశంలోనే ఎత్తైన స్వర్ణ గోపురంగా యాదాద్రి దేవాలయం ఖ్యాతిగాంచనుందని మంత్రి మాట్లాడారు. వేములవాడ, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లతో కట్టుదిట్టంగా ముందుకుపోతున్నట్లు మంత్రి మాట్లాడారు. భక్తుల నమ్మకాలు, విశ్వసాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా దేవాలయాలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు





హనుమకొండ బ్యూరో /డిసెంబర్ 04(జర్నలిస్ట్ వార్త): గ్రామాల అభివృద్ధే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వర్దన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు. బుధవారం 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్దన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు.దశలవారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి కానీ,తన డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కనంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను మా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్,హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం,ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని,సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం అని దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే,స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ విక్టర్,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్,డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్,సుభాకర్,యూత్ నాయకులు శివరాంకృష్ణ,బాబ్జి,నాయకులు,కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం సదస్సుకు బయలుదేరిన గ్రూప్ 4 అభ్యర్థులు

### - జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 4,(జర్నలిస్ట్ వార్త): ప్రజపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు పెద్దపెల్లిలో జరిగే యువవికాసం సదస్సుకు వరంగల్ జిల్లా నుండి గ్రూప్ 4 లో ఎంపికైన 149 అభ్యర్థులు బుదవారం బయల్దేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రం నుండి పెద్దపల్లికి బయలుదేరుతున్న బస్సులను జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఏవో శ్రీకాంత్ జెండా ఊపి ప్రారంభించారు.

# నేషనల్ హైవే నిర్మాణ పనులపై రైతులతో సమర్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 4,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం నేషనల్ హై నిర్మాణం పనులపై పర్వతగిరి మండలం ఏనుగల్, గీసుకొండ గ్రామం రైతులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష నిర్వహించారు. రైతుల భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధర సంతృప్తిగా లేనట్లైతే, ఆర్బిట్రేషన్ ఫైల్ చేసి తదుపరి ప్రభుత్వం ద్వారా పెంచిన ధరను చెల్లించుటకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి గీసుకొండ పర్వతగిరి తాసిల్దారులు మరియు ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.

# నేడు ఎంజీఎంలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించనున్న మంత్రి కొండ సురేఖ



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 4,(జర్నలిస్ట్ వార్త): ప్రజాపాలన ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు ఎంజీఎంలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి మంత్రి కొండా సురేఖ హాజరై ప్రారంభించానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల నిర్వాహనపై చర్చించారు. ఎంజీఎంలో ఓపి కౌంటర్లను 4 నుండి 6 కి, ఫార్మసీ కౌంటర్లను 6 నుండి 10 కౌంటర్లు , దివ్యాంగులకు, మహిళలకు ఓపి సెంటర్లను ఆధునీకరించి, మంత్రి ప్రారంభించుటతో పాటు ఎంజీఎం పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జెడ్పి సీఈవో రాం రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.